# సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం, మంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎరుకల కులస్తులు

సిద్దిపేటరూరల్, అక్టోబర్ 8: ఎరుకల శాశ్వత అభివృద్ధికి ఎరుకల సాధికారత పథకాన్ని ప్రకటించిన సీఎం కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీకి ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలోని రావురూకుల గ్రామంలో బీఆర్ఎస్వీ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం కూడా తక్కువ సంఖ్యలో ఉన్న ఎరుకలను పట్టించుకోకపోగా చిన్నచూపు చూసిందని, కానీ తెలంగాణలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఎరుకల ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎరుకల సాధికారత పథకాన్ని తీసుకురావడం హర్షణీయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. ఎరుకల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ బండి స్వామి, మాజీ వార్డు సభ్యుడు రాంచంద్రం, బీఆర్ఎస్వీ నాయకులు బండి భిక్షపతి, బండి శ్రీనివాస్, బండి కనకయ్య, బండి మహేశ్, వెంకటేశ్, రజిని, వనం యాదగిరి, నిమ్మ రాజ్‌కుమార్, వనం మహేశ్, దేవయ్య, పర్శరాములు, శివకుమార్, మల్లేశం, కరుణాకర్, రమేశ్, సత్తయ్య, అశోక్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



వర్గల్ : కొత్త పంచాయతీ భవనంలో కొలువుదీరిన మైలారం పాలకవర్గ సభ్యులు

వర్గల్, అక్టోబర్ 8 : సమైక్య రాష్ట్రంలో కరెంట్ ఎప్పుడొస్తదో.. ఎప్పుడుపోతదో తెలియని కష్టాల నుంచి బయటపడ్డామని, రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం వర్గల్ మండలం తున్కిమక్త్యాల, నెంటూర్, మైలారం, జెబ్బాపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభం, బతుకమ్మ చీరలను ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో తొమ్మిదిన్నర ఏండ్లలో గ్రామాలకు తోవలు సక్కగలేని ఊర్లకు తళుక్కుమనే రోడ్లు వేశామన్నారు. గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు, స్కూల్ బిల్డింగ్‌లు, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాలు, కాల్వలు, డ్రైనేజీలు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వేల కోట్ల నిధులతో ఊర్లను బాగు చేసుకున్నామని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, పంటకు మద్దతు ధర, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో చెరువు నిండా నీళ్లు ఉండేలా చేసుకున్నామని తెలిపారు. కటిక చీకటిని తరిమేసి ఊరంతా 24 గంటల ఉచిత కరెంట్ సాధించుకున్నామని చెప్పారు. ఇన్ని చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా మరోసారి మద్దతుగా నిలవాల్సిన అవసరముందన్నారు. అనంతరం పలు గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, జడ్పీటీసీ బాలమల్లు, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ మక్త పద్మారెడ్డి, కేసీఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, ఎంపీటీసీలు సజనాభిక్షపతిరెడ్డి, శ్యామలాసాదుల్లాగౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు సంతోషావెంకటేశ్, ఆయా గ్రామాల సర్పచులు కుమ్మరి మంజులాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, నాగరాజు, కనకయ్య, కిష్టయ్య, లింగరాములు, కనకరాజుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్**

మర్కూక్, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామంలో రూ.లక్షా 30 వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సర్పంచులు గడ్డం ప్రసాద్, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

# రాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



హుస్నాబాద్ రూరల్ : స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి షమిత, మాజీ ఎంపీ సతీమణి మాధవి

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 8 : మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ సతీమణి డాక్టర్ షమిత, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారికి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మార్కెట్‌కమిటీ చైర్మన్ రజని, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పాకాల శ్యామ్‌సుందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకటస్వామి, రాచపల్లి శ్రీనివాస్, పోగుల సంతోష్, రాచపల్లి శంకర్, నాంపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ కృషితోనే కుల సంఘం భవనాలు

**ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**




బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ కృషి ఫలితంగానే ప్రతి గ్రామంలో కుల సంఘం భవనాలకు నిధులు మంజూరైనట్లు ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని అనంతరావుపల్లిలో రూ.20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కుల సంఘాల భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పెద్ద గ్రామాలకు రూ.50 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.35 లక్షల చొప్పున ఇటీవల సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్వరాష్ట్రంలో కులవృత్తులకు ప్రాధాన్యత లభిస్తున్నదని, ఆర్థికంగా ఎదిగేలా అన్నివర్గాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. గ్రామాల్లో నిర్మించే కుల సంఘాల భవనాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే గ్రామాల రూపురేఖలు మారాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, డైరెక్టర్లు రామస్వామి, రజినీకాంత్, నాయకులు కొమురయ్య, శివకుమార్, స్వామి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 8 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఖాజీపూర్ సర్పంచ్ మమతామాధవ్, బీఆర్ఎస్ మండల సీనియర్ నియకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆదివారం ఖాజీపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో పల్లెలు ప్రతి రంగంలో అభివృద్ధి పథంలో నిలిచాయన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాగ్యలక్ష్మీచిరంజీవి, ఉపసర్పంచ్ మహేందర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గణేశ్, సంఘం సభ్యులు రమేశ్, నర్సింహులు, భూపతి, రమేశ్, బైరయ్య, స్వామి పాల్గొన్నారు.



ఖాజీపూర్‌లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్

# బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పరుగులు



గృహలక్ష్మిప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీగిరిపల్లిలో గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల సాయం అందిస్తున్నారన్నారు. ప్రొసీడింగ్ తీసుకున్న ప్రతిఒక్కరూ ఇండ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితోనే గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కులసంఘం భవనాలకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్‌ఎంపీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 8 : కుకునూరుపల్లి మండల ఆర్‌ఎంపీలు ఆదివారం ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎంపీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించిన మంత్రి ఆర్‌ఎంపీ భవనానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు, సహకరించిన రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యుడు దేవీ రవీందర్, సర్పంచ్ కిరణ్ కుమార్‌కు ఆర్‌ఎంపీలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో కుకునూరుపల్లి ఆర్‌ఎంపీ సంఘం మండలాధ్యక్షుడు లగిపెట్టి కనకయ్య, ఆర్‌ఎంపీ నాయకులు ఉన్నారు.

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 8 : పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని సర్పంచ్ సుందరగిరి స్రవంతీపరశురాములుగౌడ్ అన్నారు. ఆదివారం మద్దూరు మండలం మర్మాముల గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశంతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జిలానీ, ఉపసర్పంచ్ నిమ్మల కరుణాకర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సుమన్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ స్రవంతి